# వృద్ధురాలి మెడలో బంగారు చైను చోరీ



సిసి ఫుటేజ్‌లో పరారీ అవుతున్న గుర్తు తెలియని వ్యక్తి.

బంగారుపాళ్యం, మే 10 ప్రభాతవార్త:

మండల కేంద్రం బంగారుపాళ్యం ఎన్‌పిసి నాయుడు కాలనీలో ఆదివారం ఉదయం ఇంటి ముందర వున్న ఓ వృద్ధురాలి మెడలో బంగారు చైనును గుర్తు తెలియని వ్యక్తి లాక్కెళ్ళాడు. కాలనీకి చెందిన వెంకటమ్మ ఇంటి ముందర నిల్చుని వుండగా ద్విచక్ర వాహనంలో హెల్మెట్ ధరించిన వ్యక్తి చిరునామా కోసం విచారించాడు. ఆ వృద్ధురాలు తనకు తెలియదని చెప్తున్న సమయంలోనే ఆ వ్యక్తి ఆమె మెడలో వున్న బంగారు చైనును లాక్కొని ద్విచక్రవాహనంపై చిత్తూరు వైపు వెళ్ళాడు. వృద్ధురాలు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుప్రక్కల వారు అక్కడికి వచ్చేలోపే గుర్తు తెలియని వ్యక్తి ఊడాయించాడు. చోరీకి గురైన బంగారు చైను 24 గ్రాములు వుంటుందని ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిసి ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలించారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026


# కుప్పంకు జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం

## ఎక్స్‌ఖాతాలో పోస్ట్ సిఎం చంద్రబాబునాయుడు



కుప్పం, మే 10 ప్రభాతవార్త

కుప్పం బ్లాక్‌కు జాతీయ స్థాయిలో మూడవ ర్యాంకు రావడంతో పాటు నానాజీ దేశ్‌ముఖ్ సరో వ్తత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ -2025రావడం హర్షణీయమని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. కుప్పం బ్లాక్ 1.50కోట్ల నగదు బహుమతిని గెలుచుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. అభివృద్ధికి అంకితభావం తోడైతే ఫలితాలు ఎలా ఉంటాయో కుప్పం నిరూపించి ఒదన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రయత్నాలకు పూర్తిగా సహకరిస్తున్న కుప్పం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే రోల్‌మోడల్‌గా నిలుపుదామని పిలుపునిచ్చారు.

# గంగజాతరకు పటిష్ట బందోబస్తు

- 600 మంది పోలీసులు, 5 చెక్‌పోస్టులు, పికెట్లు, 4 రక్షక్ మొబైల్స్, 8 బ్లూకోట్స్ మొబైల్స్ 24 గంటలు పర్యవేక్షణ
- డ్రోన్ కెమెరాలతో పక్కా నిఘా
- ప్రతి గంగజాతర మండపం వద్ద ఒక ఎస్ఐ స్థాయి అధికారి
- డిఎస్పీ వెంకట నారాయణ



చిత్తూరు, మే 10 ప్రభాతవార్త:

చిత్తూరులో మంగళ, బుధవారాల్లో జరుగనున్న నడివీధి గంగజాతర ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ వెంకట నారాయణ వెల్లడించారు. చిత్తూరు కన్యకాపరమేశ్వరీ టెంపుల్ హాలులో ఆదివారం డిఎస్పీ వెంకట నారాయణ గంగమ్మ జాతర కమిటీల సభ్యులతో చిత్తూరు నడివీధి గంగ జాతర పక్కా నిర్వహణ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. అనంతరం డిఎస్పీ వెంకట నారాయణ విలేకరులతో గంగ జాతర భద్రత ఏర్పాట్లను విరించారు. చిత్తూరు నగరంలో గంగ జాతర పురస్కరించుకుని సుమారు 600 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా 5 చెక్‌పోస్టులు, 14 పికెట్లు, 4 రక్షక్ మొబైల్స్, 8 బ్లూకోట్ మొబైల్స్ 24 గంటల పాటు పర్యవేక్షిస్తుంటారన్నారు. అలాగే డ్రోన్ కెమెరాల ద్వారా జాతర ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ వుంటుందన్నారు. బజారు వీధిలో జరిగే నడివీధి గంగమ్మ జాతరతో పాటు గిరింపేట, కొంగారెడ్డిపల్లి, కట్టమంచి, సంతపేట, ఓబనపల్లి, ఓబనపల్లి కాలనీ, మంగసముద్రం ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడిన గంగమ్మ మండపాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. అలాగే జాతర వేడుకలు, ఊరేగింపులు, మండపాల పరిసర ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాలకు ఒక ఎస్ఐ స్థాయి అధికారితో పాటు సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటారన్నారు. అలాగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్, ఇతర నేరాలను అరికట్టడానికి ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే గుడి ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, ముఖ్యమైన జంక్షన్లలో పూర్తిగా కవర్ అయ్యేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు గాంధీ సర్కిల్ వద్ద అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా భక్తులు పాటించాల్సిన సూచనలు, జాగ్రత్తలు, అత్యవసర సమాచారంను బజారువీధి, చర్చివీధి, పొన్నియమ్మన్ కోవిల్ వీధి, హైరోడ్డు తదితర ప్రాంతాల్లో ఒకే పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టం ద్వారా తెలియజేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. చిత్తూరులో సెక్షన్ 30 అమలులో వున్నందున ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ వెంకట నారాయణ హెచ్చరించారు.

# మాతంగి వేషంలో గంగమ్మ







తిరుపతి, మే 10 ప్రభాత వార్త

తిరుపతి నగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయం జాతరవేడుకల్లో ఆదివారం మాతంగి వేషంతో అమ్మవారు వైభవంగా దర్శనమిచ్చారు. మాతంగి వేషధారణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ జాతరలో భాగంగా పురుషులు స్త్రీల వేషాల్లో, స్త్రీలు పురుషుల వేషాల్లో ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సంప్రదాయబద్ధంగా మాతంగి వేషాలు ధరించిన భక్తులు గంగమ్మ నామస్మరణల మధ్య పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. ఆలయం భక్తులతో కిక్కిరిసిపోగా, జాతర ప్రాంగణం భక్తి ఉత్సాహాలతో మార్మోగింది.

# తాతయ్యగుంట గంగమ్మకు తుడా చైర్మన్ సారె





తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:

తిరుపతి పురవీధుల్లో జాతర సందడి మిన్నంటింది ఆధ్యాత్మికతకు, సంస్కృతికి అద్దం పట్టింది. డప్పులు హోరుతో మారుమోగిన తిరుపతి పురవీధులు. తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం, తాతయ్యగుంట గంగమ్మ గంగ జాతర పురస్కరించుకుని గంగ ్మమ్మకి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ దివాకర్ రెడ్డి అంగరంగ వైభవంగా సారే ను సమర్పించారు. తిరు పతి పుర ప్రజలందరినీ చల్లగా చూసే కరుణామయి గంగమ్మ తల్లి. ఈ జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది మన సంస్కృతికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, ఎస్ ఈ రవీంద్రయ్య, సీపిఓ దేవికుమారి, భూసేకరణ అధికారి సుజన, ఏపీఓలు, జేపీఓలు, ఏవో శైలజ, వారి కుటుంబ సభ్యులు, కూ టమి నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

వి.కోట మే 10 ప్రభాతవార్త:



పెళ్లి శుభకార్యానికి సీరియల్ సెట్ వేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన సం ఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు.యాలకల్లు పంచాయితీ కల్లుపల్లికి చెందిన మోలా ( 40) మండల కేంద్రమైన వి.కోట లోని దుర్గానగర్ లో శామియానా, లైటింగ్ దుకాణం నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నారు.ఆదివారం గృహం వద్ద వివాహ శుభకార్యానికి సీరియల్ బల్బులు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు 11 కె.వి విద్యుత్ లైన్ కు సీరియల్ సెట్లు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి స్థానికులు తరలించారు.అప్పటికే మోలా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య నలుగురు సంతానం కలరు. యాలక ల్లు పంచాయితీలో తెలుగుదేశం పార్టీ తరఫున ఆరవ వార్డు మెంబర్ గా ఇటీవల వరకు అతను ప్రజలకు సేవలందించారు. చేతి పని పైన ఆధారపడి కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది.ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఈ మేరకు పోలీసులకు సమాచారం అందింది.

## గణనాధుని సన్నిధిలో

# కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్



కాణిపాకం, మే 10 ప్రభాతవార్త :

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి జ్ఞానేష్ కుమార్ కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయం వద్ద జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ తుషార్ దూడిలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో రాజగోపురం వద్ద దేవస్థానం ఈవో కే పెంచల కిషోర్, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నవగ్రహ ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అలంకార మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేయగా ఈవో పెంచల కిషోర్ స్వామి వారి శేష వస్త్రాలను, ప్రసాదాలను, స్వామి వారి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞానేష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో తిరుమల కాణిపాకం స్వామి వారి ఆశీస్సులు కోసం వచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో జరగనున్న అన్ని రకాల ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా, పారదర్శ కంగా జరిగేలా ఆశీర్వదించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవింద రావు, చిత్తూరు, శ్రీకాళహస్తి ఆర్డీవోలు శ్రీనివాసరావు, భాను ప్రకాష్ రెడ్డి, చిత్తూరు డి.ఎస్.పి వెంక టరమణ, కాణిపాకం ఏ ఈ ఓ లు రవీంద్రబాబు, ధనపాల్, చిత్తూరు రూరల్ వెస్ట్ సిఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్ఐ నర్సింహులు, ఐరాల తాసిల్దార్ లోకేశ్వరి లతో పాటు పలువురుఅధికారులు అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.

# భక్తులపై తేనెటీగల దాడి





పెనగలూరు మే 10 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం దామచెర్ల అటవీ ప్రాంతంలోని నక్క శిల్ప గుర్రప్ప స్వామి దేవస్థానానికి భక్తులు దర్శనార్థం వెళ్లి స్వామివారికి కోళ్లు మరియు నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అక్కడే భోజనాలు వండుకుంటూ ఉండగా ఉదయం సుమారు 11.00 గంటల సమయంలో అకస్మాత్తుగా తేనెటీగల గుంపు భక్తులపై దాడి చేసింది. ఈ ఘటనలో ముగ్గురు చిన్న పిల్లలు, ఐదుగురు మహిళలు, ఆరుగురు పురుషులు కలిపి మొత్తం 14 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పెనగలూరు మరియు చిట్వేల్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే అంబులెన్సుల ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించడం జరిగినది. ప్రస్తుతం గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది. పోలీస్ అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి వైద్యుల ద్వారా చికిత్స వివరాలు తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాలలో దేవాలయ దర్శనాలకు వెళ్లే భక్తులు ముఖ్యంగా ఎండాకాలంలో తేనెటీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెద్ద శబ్దాలు చేయకుండా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని పోలీస్ శాఖ సూచించింది.

# సెమినార్ హాలా.. అసాంఘిక కార్యకలాపాల కేంద్రమా?

## 20 ఏళ్లైనా పూర్తికాని గోల్డెన్ జూబ్లీ హాల్, ఎస్వీయూలో పూర్తి కాక కూలిపోతున్న ప్రాజెక్ట్ వెంటనే పనులు ప్రారంభించాలి: ఏఐఎస్ఎఫ్





తిరుపతి విద్య, మే 10 ప్రభాత వార్త

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రెండు దశాబ్దాలుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన గోల్డెన్ జూబ్లీ కాంప్లెక్స్ ఆఫ్ సెమినార్ హాల్స్‌పై అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యూనివర్సిటీ అధ్యక్షుడు రవి యాదవ్, కార్యదర్శి వెంకటేశులు హాల్‌ను సందర్శించి, "ఇది విద్యార్థుల కోసం నిర్మిస్తున్న సెమినార్ హాలా.. లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన శిథిల భవనమా?" అని ప్రశ్నించారు.2004లో భారీ హంగామాతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పునాది రాయి వేయగా, 2006లో పనులు మొదలై 2010కే పూర్తిగా ఆగిపోయాయని తెలిపారు. అప్పటి నుంచి వచ్చిన అధికారులు, పాలకులు, వీసీలు ఈ నిర్మాణాన్ని పూర్తిగా గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతున్నా యూనివర్సిటీ పాలకులకు చీమకుట్టినట్టూ లేదని విమర్శించారు.ఇతర భవనాలు కొద్ది సంవత్సరాల్లో పూర్తి అవుతున్నా, 20 ఏళ్లుగా ఈ ప్రాజెక్టు శిథిలావస్థలో పడి ఉండటం ఎస్వీయూ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాత్రి వేళల్లో ఈ భవనం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోందని ఆరోపించారు. వెంటనే నిర్మాణ పనులు పునఃప్రారంభించి పూర్తి చేయాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దినేష్, ఉదయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వేగం అదుపు కోల్పోయిన కారు

## డివైడర్‌ను అధిగమించి ఆర్టీసి బస్సును ఢీకొట్టిన వైనం

## భార్య దుర్మరణం .. భర్త పరిస్థితి విషమం

చంద్రగిరి, మే 10 ప్రభాతవార్త:




అధిక వేగం ప్రమాదకరమనే పోలీసు హెచ్చరికను పెడ చెవిన పెట్టిన పాపానికి మూల్యం చెల్లించిన దుస్సం ఘటన ఆదివారం తొండవాడ స్వర్ణముఖీ నది వంతెనపై చోటుచేసుకున్నది. సిఐ సురేష్ కుమార్ అందించిన వివరాల మేరకు.. తిరుపతిలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న సుగుణలత తన భర్త విజెఎంఎస్ రాజు దంపతులు ఐరాల నుండి తిరుపతికి కారులో వస్తున్నారు. పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై తొండవాడ హైవే స్వర్ణముఖీ వంతెన వద్దకు చేరుకునే క్రమంలో అధికవేగంతో వస్తున్న రాజు కారు అదుపుతప్పి డివైడర్‌ను అధిగమించి అటు వైపు తిరుపతి నుండి వస్తున్న ఆర్టీసి బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు ధ్వంసం కాగా సుగుణలత (52) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో రాజు తీవ్రగాయాలతో విషమ పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. 108 ద్వారా రాజును తిరుపతి రుయాకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా పాలేటమ్మ గంగ జాతర ఉత్సవాలు

## - మూడు రోజులుగా కొనసాగుతున్న జాతర ఉత్సవాలు





పులిచర్ల, మే 10, ప్రభాతవార్త:

పులిచెర్ల మండలం కే.కొత్తపేట గ్రామంలో గ్రామదేవత శ్రీ పాలేటమ్మ గంగ జాతర ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. జాతరకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలుభారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దాదాపు మూడు పంచాయతీల పరిధిలోని సుమారు 30 గ్రామాలకు అమ్మవారి ఊరేగింపు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గ్రామదేవతను అలంకరించిన పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లుతూ ప్రతి ఇంటి వద్ద భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకగా, యువకులు డప్పులు, కోలాటాలతో ఊరేగింపును ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం రాయవారి పల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక సోమవారం పోశంవారిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు అమ్మవారి ఊరేగింపు కొనసాగనుంది. అనంతరం మంగళవారం ఎల్లంకివారిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు అమ్మవారు ఊరేగింపుగా వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు సాగనున్న ఈ జాతర ఉత్సవాల ముగింపుగా మంగళవారం సాయంత్రం కే.కొత్తపేట గ్రామ దేవత ఆలయం వద్ద సంప్రదాయ బద్ధంగా పొంగళ్ళు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి సమర్పించి జాతరను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీస్సులతో గ్రామాల్లో సుఖశాంతులు, పంటల సమృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిత్తూరు, మే 10 ప్రభాతవార్త:

కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌లను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. అర్జీదారులు తమ సమస్యలు పరిష్కారం కాకుంటే లేదా ఫిర్యాదుకు సంబంధించిన సమాచారంను తెలుసుకోవడానికి 1100 నెంబర్‌కు డయల్ చేసి తెలుసుకోవచ్చునన్నారు. కలెక్టరేట్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు జిల్లా అధికారులు అందరు హాజరవుతారన్నారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిలో సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలకు సంబంధిత అధికారులు విధిగా హాజరై ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.

## గ్రంథాలయంలో ఘనంగా మాతృదినోత్సవం



కుప్పం, మే 10 ప్రభాతవార్త

స్థానిక గ్రంథాలయ శాఖలో ఆదివారం వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మాతృదినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈస ందర్భంగా వేసవి శిక్షణ శిబిరంకు వస్తున్న పిల్లల తల్లులు ఈ కార్యక్రమంకు హాజరయ్యారు. పిల్లలు తాము నేర్చుకున్న మాతృప్రేమ పాటను పాడి విన్పించడంతో పిల్లల తల్లులు ఎంతగానో ఆనందించారు. గ్రంథాలయంలో పిల్లలకు ఇస్తున్న శిక్షణ పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి సత్యవాణి పాల్గొన్నారు.

## నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక : కడ పి.డి



కుప్పం, మే 10 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10.30గంటలనుంచి మధ్యాహ్నాం 1గంట దాకా ఈ కార్యక్రమం జరుగుతుం దన్నారు. వివిధ సమస్యలపై ప్రజలనుంచి నేరుగా వినతులు స్వీకరిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చెరువులో పడ్డ దుప్పి.. రక్షించి అడవిలో వదిలిన వైనం !!

కుప్పం, మే 10 ప్రభాతవార్త

అటవీ ప్రాంతం నుంచి దారితప్పి వచ్చిన ఓ దుప్పి ఓ పక్క ప్రజలు, మరో పక్క శునకాల తాకిడికి ప్రమాదవశాత్తు కుప్పం చెరువులో పడింది. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు స్థానికుల సహకారంతో దుప్పిని నీటినుంచి పైకి తెప్పించి మరలా అటవీ ప్రాంతంలో వదిలేశారు. అటవీ ప్రాంతం నుంచి ఈ దుప్పి దారి తప్పి వచ్చిందని గుడుపల్లె అటవీ ప్రాంతం వైపు దుప్పిని వదిలేసినట్లు ఎఫ్ఆర్వో జయశంకర్, డిఆర్వో సమీర్ బాషా తెలిపారు.

## గుంతతో ప్రమాదకరంగా రోడ్డు



కుప్పం, మే 10 ప్రభాతవార్త

స్థానిక హెచ్‌పి రోడ్‌లో విద్యానికేతన్ స్కూలు సమీపంలో కాలువ వద్ద ఉన్న రోడ్డు ప్రమాదకరంగా మారింది. కాలువపైన శాశ్వత కల్వర్టు లేకపోయింది. ఆ మార్గంలో చిన్నపిల్లలు, వృద్ధులు, పాదచారులు తిరగడంతో పాటు ద్విచక్రవాహనాలు సైతం రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపులో గుంత ప్రమాదకరంగా మారిందని దీంతో ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## నేడు పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, మే 10 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చిత్తూరు పాత జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకుంటే క్షేత్ర స్థాయిలో వాటిని పక్కాగా పరిశీలించి పరిష్కరించడానికి పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటారని ఎస్పీ తెలిపారు.

# గంగ జాతరకు ట్రాఫిక్ మళ్ళింపు

చిత్తూరు, మే 10 ప్రభాతవార్త:

చిత్తూరు నడివీధి గంగజాతర పురస్కరించుకుని పోలీసులు ప్రజల సౌకర్యం దృష్ట్యా నగర పరిధిలో విస్తృతంగా ట్రాఫిక్ మళ్ళింపులు చేపట్టారు. ఈ ట్రాఫిక్ మళ్ళింపులు ఆదివారం నుండి ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో వుంటుందని చిత్తూరు డిఎస్పీ జె.వెంకట నారాయణ తెలిపారు. 12, 13 తేదీల్లో కొంగారెడ్డిపల్లి గంగ జాతర సందర్భంగా పుత్తూరు-తిరుత్తణి వైపుకు వెళ్ళే ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు ఎల్‌జిబి టవర్స్, కట్టమంచి వై జంక్షన్ మీదుగా సాంబయ్య కండ్రిగ వైపు వెళ్ళాల్సి వుంటుంది. అలాగే పుత్తూరు, తిరుత్తణి వైపు నుండి వచ్చే వాహనాలు సాంబయ్యకండ్రిగ వద్ద డైవర్షన్ తీసుకుని కట్టమంచి వై జంక్షన్ చేరుకుని అక్కడి నుండి ఎల్‌జిబి టవర్స్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్ళాల్సి వుంటుంది. అలాగే చెన్నై, బెంగళూరు, పలమనేరు వైపు వెళ్ళాల్సిన లారీలు, ట్రక్‌లు సాంబయ్యకండ్రిగ వద్ద డైవర్షన్ తీసుకుని కట్టమంచి వై జంక్షన్ మీదుగా మురకంబట్టు మార్గంలో నేషనల్ హైవే సిక్స్‌లైన్‌పై ప్రయాణించి వరిగిపల్లి, యాదమరి జంక్షన్ మీదుగా వెళ్ళాల్సి వుంటుంది.

- రెడ్డిగుంట, వరిగిపల్లి నుండి పుత్తూరు, తిరుత్తణి వైపుకు వెళ్ళే లారీలు, ట్రక్‌లు యాదమరి జంక్షన్ మీదుగా నేషనల్ హైవే సిక్స్‌లైన్‌పై ప్రయాణించి మురకంబట్టు మార్గంలో కట్టమంచి వై జంక్షన్ మీదుగా సాంబయ్యకండ్రిగ చేరుకుని వెళ్ళాల్సి వుంటుంది.
- లారీలు, ట్రక్‌లు, ఇతర భారీ వాహనాలు గంగ జాతర పురస్కరించుకుని నగరంలోకి ప్రవేశం అనుమతించబడదు, ఈ నిబంధనలు 14వ తేదీ వరకు అమలులో వుంటాయి.
- 13వ తేదీ చిత్తూరు నడివీధి గంగజాతర ముగింపు, ఓంశక్తి భక్తుల వాహనాల ఊరేగింపు పురస్కరించుకుని వేలూరు వైపు నుండి వచ్చే బస్సులు రెడ్డిగుంట మీదుగా ఇరువారం, మురకంబట్టు మార్గంలో ప్రయాణించి ఎల్‌జిబి టవర్స్ చేరుకుని ఆర్టీసీ బస్టాండ్‌లోకి వెళ్ళవలెను.
- పలమనేరు, బెంగళూరు వైపు నుండి వచ్చే వాహనాలు సాఫ్ట్ టౌన్ వద్ద డైవర్షన్ తీసుకుని మురకంబట్టు-కట్టమంచి వై జంక్షన్ మార్గంలో ప్రయాణించి ఎల్‌జిబి టవర్స్ మీదుగా బస్టాండ్‌లోకి వెళ్ళాలి.
- తిరుపతి వైపు నుండి వచ్చే వాహనాలు ఎల్‌జిబి టవర్స్ వద్ద నుండి నేరుగా ఆర్టీసీ బస్టాండ్‌లోకి వెళ్ళాల్సి వుంటుంది.
- వేలూరు, పలమనేరు వైపు నుండి వచ్చే ప్రైవేటు బస్సులు రెడ్డిగుంట, ఇరువారం వద్ద వరకే అనుమతించబడును. పై ట్రాఫిక్ డైవర్షన్లు బుధవారం మధ్యాహ్నాం 1 గంటల నఉండి గురువారం తెల్లవారుజాము 2 గంటల వరకు అమలులో వుంటుంది.
- అలాగే బుధవారం ఈశ్వరుని గుడి వద్ద నుండి ఓం శక్తి వాహనాల ఊరేగింపు, మాక్స్ వద్ద ఆర్కెస్ట్రా ఎనిర్వహించబడును ఈ సందర్భంగా నగర పరిధిలో ట్రాఫిక్ పరిమితులు విధించడం జరిగింది.
- అలాగే తిరుపతి వైపు నుండి వచ్చే టూ వీలర్లు, కార్లు, ఇతర వాహనాలు ఎల్‌జిబి టవర్స్, కోర్టు వరకు మాత్రమే అనుమతించబడును . వీరు ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ప్రవేశించి ఫారెస్ట్ రూట్ మీదుగా వెళ్ళాల్సి వుంటుంది.
- పలమనేరు వైపు నుండి వచ్చే టూవీలర్లు, కార్లు, ఇతర వాహనాలు ఎంఎస్ఆర్ సర్కిల్ వరకు మాత్రమే వాహనాలకు అనుమతి వుంటుంది. వీరు మిట్టూరులో ప్రవేశించి ఫారెస్ట్ రూట్ మీదుగా వెళ్ళాల్సి వుంటుంది. అలాగే పుత్తూరు వైపు నుండి వచ్చే వాహనాలు ఆర్టీసీ బస్టాండ్ వరకు మాత్రమే అనుమతించబడును.
- చిత్తూరు హైరోడ్డు, చర్చివీధి, బజారు వీధిలో ఎలాంటి వాహనాలకు అనుమతి వుండదు.

## ధనకొండ గంగమ్మ జాతరలో ఎంఎల్ఏ అమర్‌నాథ్‌రెడ్డి



బైరెడ్డిపల్లి, మే 10 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం కోట్రేపల్లి గ్రామంలో జరుగుతున్నటువంటి ధనకొండ గంగమ్మ జాతరకు, గంగమ్మ గుడి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పలమనేరు శాసనసభ్యులు అమర్ నాథ్ రెడ్డి విచ్చేయడం జరిగినది. కమిటీ సభ్యులు బాణాసంచాకాల్చి శాసనసభ్యులను ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు దుశ్యాలువాతో సత్కరించి ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల తెలుగుదేశం నాయకులు కిషోర్ గౌడ్,సుబ్రహ్మణ్యంశెట్టి, మంజునాథ్ రెడ్డి,నాగరాజు నాయుడు, దిలీప్,కృష్ణమూర్తి,జయరాం రెడ్డి, గోవిందస్వామి, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గుడి కమిటీ వారితో గుడికి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

## గుంతూరులో పశువుల పండుగ



బంగారుపాళ్యం, మే 10 ప్రభాతవార్త:

మండలంలోని గుంతూరు దళితవాడలో ఆదివారం మైలేరు పండుగను నిర్వహించారు. దళతవాడలోని పశువులను వివిధ పుష్పాలు, బెలూన్లతో అలంకరించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం పశువులకు పరుగు పందెలు చేపట్టారు. పరుగు పందెంలో పరుగెడుతున్న గిత్తలను అదుపు చేయడానికి యువత ప్రయత్నించింది. ఆ సమయంలో పలువురు స్వల్పంగా గాయపడ్డారు. చివరగా గెలుపొందిన పశువులకు బహుమతులు ప్రదానం చేశారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు



పులిచెర్ల, మే 10, ప్రభాతవార్త

మండలంలోని వెలసి వున్న అమ్మవారికి ఆదివారం ఉదయం అమ్మవారికి కలసస్థాపన మహాగణపతి ప్రార్థన, అభిషేకం, విశేషాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఉభయదారులుగా వెంక రెడ్డి రమణారెడ్డి, లావణ్య, కార్తీక్ రెడ్డి, వాళ్ళ కుటుంబ సభ్యులు. అమ్మవారి పూజ కైకరంలో పాల్గొన్నారు. భక్తాదులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గంగమ్మజాతరలో రామిరెడ్డి ధ్వజారెడ్డికి ఘన స్వాగతం



రైల్వే కోడూరు రూరల్, మే 10 ప్రభాతవార్త

రైల్వే కోడూర్ మండలంలోని రాఘవరాజుపురం కాపల్లె నందు ఆదివారం గంగమ్మ జాతర నిర్వాహకులు కోడూరు వైసిపి నాయకులు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారికి మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. కాపల్లి గ్రామస్తులు తన పట్ల చూపిస్తున్న అభిమానానికి నిత్యం అందుబాటులో ఉండి వారి సేవలో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంభం బాలనాగిరెడ్డి, కంభం శ్రీనివాసులు రెడ్డి, కంభం నాగేందర్ రెడ్డి, బైరెడ్డి అనిల్ రెడ్డి తోపాటు ధనుంజయ నాయుడు, ప్రతాప్ రెడ్డి, ఆనంద యాదవ్, అనంతరాజుపేట మైనారిటీ నాయకులు షఫీ, దాడిశెట్టి సిద్దు రాయల్, మల్లు పవన్ రెడ్డి, మాదినేని సురేందర్ రెడ్డి, నాగరాజు, శివారెడ్డి, వాసిరెడ్డి, బండి శివారెడ్డి, బండి వెంగల్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొని ధ్వజారెడ్డిని గజమాలతో ఊరేగింపు నిర్వహించారు.

## దుర్యోధన వధతో ముగిసిన మహాభారత ఉత్సవం



పాలసముద్రం, మే 10 ప్రభాతవార్త :

మండలంలోని వనదుర్గాపురం గ్రామానికి సమీపంలో గల పాంచాలి ధర్మరాజుల సమేత ఆలయంలో గత పది రోజులుగా అంగరంగ వైభవంగా మహాభారత ఉత్సవాన్ని నిర్వహించారు. పగటిపూట హరికథ రాత్రి వేళలో మహాభారతంకు సంబంధించి నాటకంలు ప్రదర్శించారు. ఆదివారం మధ్యాహ్నాం దుర్యోధన వద తో మహాభారత ఉత్సవం అంతిమ ఘట్టంకు చేరుకున్నది. చివరిగా సాయంకాలం ఉదయం నుంచి ఉపవాసంతో కంకణం కట్టుకున్న భక్తులు అగ్నిగుండ ప్రవేశం తో మహాభారత ఉత్సవం ముగిసింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ చికిత్స



రైల్వే కోడూరు రూరల్, మే 10 ప్రభాతవార్త

రైల్వే కోడూరు పట్టణంలోని హెచ్ ఎం ఎం హై స్కూల్ నందు రైల్వే కోడూరు వైసీపీ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ కిట్స్‌లను సంబంధిత వ్యక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా సంబంధిత వ్యక్తులలో పక్షపాతం రాకుండా జాగ్రత్తలు పాటిస్తూ అదేవిధంగా ఫిజియోథెరపీ ద్వారా సంబంధిత వ్యక్తులు ఉపశమనం పొందవచ్చు అని ధ్వజారెడ్డి తెలిపారు. మండలంలో ఫిజియోథెరపీని ఉచితంగా కిట్స్ ను అందజేయడం సంతోషించదగ్గ విషయమని పాల్గొన్న నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు యాదవ సంఘం కౌరెడ్డి సిద్దయ్య, ప్రతాప్ రెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు ముజీబ్, మస్తాన్, పేట షఫీ మాజీ సర్పంచులు హరికృష్ణ రెడ్డి, ఆర్వి రమణ, సుబ్రహ్మణ్యం రాజు, ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, లత, రమణారెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, చంటి నాగరాజు, లక్ష్మీ      మ్మపతి, పవన్ మరియు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## డ్రోన్‌సాయంతో పేకాట రాయుళ్లు అరెస్ట్



శాంతిపురం, మే 10 ప్రభాతవార్త

మండలంలోని జీడిగుట్ల వద్ద పేకాట ఆడుతున్న 14మందిని డ్రోన్ సాయంతో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు నరేష్, వెంకటమోహన్‌లు అదుపులో తీసుకున్నారు. ఈసందర్భంగా వారి నుంచి 18వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

## మహిళల భద్రత మా బాధ్యత : డి.ఎస్.పి



రామకుప్పం,మే 10 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మహిళల భద్రత మా బాధ్యత అవగాహన కార్యక్రమం విజలాపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం డి.ఎస్.పి పార్థసారథి మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని కుటుంబాల్లో వేధింపులు, అత్యయత్నాలు ఇతర సమస్యలపై పోలీసులకు తెలపాలన్నారు. గంజాయి, సారాయి ఇతర మత్తు పదార్థాలతో యువత అలవాటు పడవద్దన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత పాటించి, మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై వెంకట మోహన్, పోలీస్ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధనకొండ గంగమ్మను దర్శించుకున్న వైసిపి నాయకులు



బైరెడ్డిపల్లి, మే 10 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం కోట్రేపల్లి గ్రామంలో వెలసిన ధనబండ గంగమ్మజాతరలో భాగంగా ప్రముఖులు ఆతల్లిని దర్శించుకోవడం జరిగినది. చిత్తూరు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు గంగజాతరలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి మొగసాల రెడ్డప్ప ఆయనతోపాటు రావడం జరిగినది. ఈ సందర్భంగా గంగమ్మ గుడి కమిటీ సభ్యులు వారికి దృశ్యాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యవసరం అయితేనే ఫిర్యాదుదారులు జిల్లా కలెక్టరేట్‌కు రావాలి

## జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్ , మే 10 ప్రభాతవార్త:..



జిల్లా, డివిజన్, మండల స్థాయిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆదివారం మీడియాకు తెలిపారు. మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాల్లో పి జీ ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల కార్యాలయంలో తహశీల్దారులు, ఎంపీడీవోలు, ఇతర మండల అధికారులు, ఆర్డీవో కార్యాలయాల్లో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఇతర డివిజనల్ అధికారులు పాల్గొని వినితలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మండల, రెవెన్యూ డివిజన్ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలకు సంబంధించి ప్రజలు తమ అర్జీలను మండల కార్యాలయాలు లేక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో తమ వినతులను సమర్పించ వచ్చని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న దృష్ట్యా అత్యవసరమైతే తప్ప అర్జీదారులు వినతులు సమర్పించడానికి వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా కలెక్టరేట్ కు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షి ంచడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. . సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్ అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సైనిక్ స్కూల్‌లో విశ్వం విద్యార్థుల విజయం

## ఏపీ-తెలంగాణ టాపర్‌గా గీతిక 285 మార్కులతో రాష్ట్రాల్లో తొలి ర్యాంక్

### కలెక్టర్ చేతుల మీదుగా ఘన సత్కారం

తిరుపతి విద్య, మే 10 ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా నిర్వహించిన 2026 ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో తిరుపతి విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. విశ్వం విద్యార్థిని కే. గీతిక 300 మార్కులకు గాను 285 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రథమ ర్యాంక్ సాధించి సైనిక్ స్కూల్ కలికిరిలో సీటు దక్కించుకుంది. రాష్ట్ర టాపర్‌గా నిలిచిన గీతికను తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఐ ఏ ఎస్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఐ ఏ ఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని అధికారులు పేర్కొన్నారు. విశ్వం విద్యాసంస్థల అధినేత డా. ఎన్. విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో రాష్ట్ర స్థాయి అగ్ర ఫలితాలు సాధించడం విశ్వం విద్యార్థులకు ఆనవాయితీగా మారిందన్నారు. గత 36 ఏళ్లుగా నాణ్యమైన విద్యతో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యాసంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని గీతికను అభినందించారు. పోటీ పరీక్షలకు సంబంధించి మరిన్ని వివరాలకు 86888 88802, 93999 76999 సంప్రదించవచ్చు అని చెప్పారు.

# ఘనంగా శ్రీ నారద మహాముని జయంతి వేడుకలు

చంద్రగిరి, మే 10 ప్రభాతవార్త:



స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆదివారం శ్రీ నారద మహాముని జ యంతి వేడుకలను హిందూ సం ఘాల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భం గా విశిష్ట అతిథి క్రీడా భారతి రాష్ట్ర కార్యదర్శి పాదిరి ధనంజయ రెడ్డి మాట్లాడుతూ సృష్టికర్త బ్రహ్మదేవుడి మానసపుత్రుడు నారద మహాముని కలహభోజనుడు కాదని లోక కళ్యాణ కారకుడని అన్నారు. లోకాలను కలియదిరుగుతూ అప్పట్లోనే విష్ణుభగవానుడిని, ధర్మాన్ని సమాజానికి చేరవేసిన తొలి పాత్రికేయుడుగా అభివర్ణించారు. వార్తను సమాజ హితానికి అందించే ప్రతి విలేకరికి నారద మహాముని స్ఫూర్తిదాత అని అన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయుడు తెలగం రాజగోపాల్‌ను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. రూ.1001/-లు నగదు పురస్కారాన్ని అందజేశారు. హిందూ సంఘం నాయకుడు జంగం రూపేంద్ర ఆయనకు భరతమాత చిత్రపటాన్ని అందజేశారు. జర్నలిజంలో రాజగోపాల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జింకా తిరుమలేష్, సుధాకర్, ఒడుగు మనోజ్, జగన్, మహేష్, లోహిత్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి

తిరుపతి, మే 10 ప్రభాత వార్త



ఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన




తిరుపతి, మే 10 ప్రభాత వార్త

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుపతి ట్రాఫిక్ పోలీసులు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో తిరుపతిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రహదారి భద్రతకు సంబంధించిన పలు ముఖ్యాంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ చట్టవిరుద్ధమని, అప్రాయపూర్తి కాని వారు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం తీవ్రతను తగ్గించవచ్చని వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, వాహనాల వేగ నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ. సంజీవ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# గ్రామీణ విద్యార్థులకు సువర్ణ అవకాశం

## - పినాక ప్రజా సాధికార ట్రస్టు

తిరుపతి హెల్త్, మే 10, ప్రభాతవార్త




పినాక ప్రజా సాధికార ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి బడికల గాయత్రి మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీసి, వారికి ప్రేరణ కలిగించి, వారి జీవితంలో వెలుగులు నింపడానికి సహోదపడుతుందని చెప్పారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పినాక 2012లో ప్రారంభించామన్నారు. ఇంత వరకు 6500 మంది రాయలసీమ డిగ్రీ విద్యార్థులకు ఆంగ్లం మాట్లాడడం, జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, డిబేట్, మౌఖిక పరీక్షలు వంటి విషయాలలో సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. పినాక ప్రజా సాధికార ట్రస్ట్ ట్రస్టీ రాహిత్య సంపతి మాట్లాడుతూ ఆంగ్లం సరళంగా, భయం లేకుండా మాట్లాడడం, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, నాయకత్వ లక్షణాలు పెంచడం వలన పినాక ట్రస్టు ఎంతో మంది పేద విద్యార్థులను ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాపార రంగాలలో స్థిరపడే విధంగా చేయడం జరిగింది అన్నారు. పినాక వ్యవస్థాపక అధ్యక్షులు, ఆదాయపు శాఖ కమిషనర్ బి.యాదగిరి మాట్లాడుతూ పినాక యువ సాధికార కోర్సు 2026 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ, డిగ్రీ చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశమన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపూర్, ధర్మవరం, మదనపల్లి, రాయచోటి, పలమనేరు. నగరిలలో 8 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క సెంటర్లో 100 మందికి అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 400 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, మే 11 నుంచి ప్రారంభమై జూన్ రెండు వరకు మూడు వారాల పాటు కొనసాగుతుంది. ఆసక్తికర విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. పినాకాట్రస్ట్.కామ్‌ను సందర్శించి గూగుల్ షీట్ పూరించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. లేదా వెబ్ సైట్‌లో గల పాంప్లెట్స్‌లో గల కోర్స్ డైరెక్టర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు.

# నాగలాపురం మార్కెటింగ్ కమిటీ పాలక మండలి సన్మాన కార్యక్రమం

నాగలాపురం, మే 10 ప్రభాతవార్త:



నాగలాపురం వ్యవసాయ మార్కెటింగ్ యార్డు ఆవరణలో ఆదివారం సాయంత్రం 7 గంటలకు నాగలాపురం మార్కెటింగ్ కమిటీ పాలకమండలి సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు తెలుగుదేశం పార్టీ కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పనబాక లక్ష్మి, నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే హేమలత, మండల పార్టీ అధ్యక్షుడు ప్రణీత్‌రెడ్డి కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మార్కెటింగ్ కమిటీ పాలక మండలి సభ్యులను శాలువలతో సన్మానించి అభినందనలు తెలిపారు. రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతికి మార్కెటింగ్ కమిటీ కీలక పాత్ర పోషించాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం అభినందనలు తెలియజేశారు.

# తిరుపతి డివిజన్

## ఎన్నిమురేటర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలి

### డిఆర్ఓ మోహన్‌కుమార్



కార్వేటినగరం, మే 10 ప్రభాతవార్త:

ఎన్నిమురేటర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి ఖచ్చితమైన డేటాను సేకరించాలని తెలిపారు. కార్వేటినగరంలో జనగణన సర్వేని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనగణన సర్వేలో ఎన్నిమురేటర్లు అందరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితమైన డేటాని సేకరించి సర్వేని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సర్వేలో క్షేత్రస్థాయిలో గృహయజమానులతో మర్యాదపూర్వకగా మెలగాలన్నారు. ఆయన వెంట తాహశీల్దార్ కె. నాగరాజు, రెవిన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్...

# టీడీపీలోకి వైస్ ఎంపీపీ ఉపేంద్ర

వడమాలపేట, మే 10 ప్రభాతవార్త:




వైసీపీ నాయకుడు, వడమాలపేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దొమ్మరాజు ఉపేంద్ర వర్మ తన అనుచరులతో ఆదివారం టీడీపీలో చేరారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కండువాలు వేసి వీరిని సాదరంగా ఆహ్వానించారు. వడమాలపేట మండలం ఎస్వీ పురంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉపేంద్రవర్మ తన అనుచరులు, 50 కుటుంబాలు ప్రజలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉపేంద్రవర్మ మాట్లాడుతూ గత పదేళ్లుగా వైసీపీ పార్టీలో పని చేసినా సరైన గుర్తింపు లభించలేదని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆకట్టుకోవడంతో టీడీపీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్న టీడీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వడమాలపేట రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. పార్టీలో చేరిన నాయకులు మధురాజు, హేమాద్రి, వెంకమరాజు, కృష్ణంరాజు, గిరీష్, నవీన్, లోకేష్, టీడీపీ నాయకులు ధనంజయలునాయుడు, మురళీధర్‌రెడ్డి, షణ్ముగంరెడ్డి, దాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో చెట్లు నరికివేత

సత్యవేడు, మే 10 ప్రభాతవార్త:

సత్యవేడు మండలంలో కలప దొంగలు అధికమవుతున్నారు. ఎక్కడబడితే అక్కడ చెట్లను నరికి వేసి రాత్రికి రాత్రే అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో భాగంగానే బాలకృష్ణాపురం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏపుగా పెరిగిన చెట్లను గుర్తు తెలియని కలప దొంగలు అక్రమంగా నరికి వేసి తరలించేశారు. పాఠశాల ప్రాంగణంలో వేప, కానుగ వంటి పలు రకాల చెట్లు ఉండడం వల్ల పాఠశాల పిల్లలకే గాక గ్రామసభ, ప్రభుత్వ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ చెట్లే నీడ నిచ్చేవి. అయితే ప్రభుత్వం వేసవి సెలవలు ప్రకటించడంతో ఇదే అదనంగా భావించి కలప దొంగలు పాఠశాల ప్రాంగణంలో నీడనిచ్చే చెట్లను అక్రమంగా నరికి వేసి తరలించి పోయారు. దీనిపై సంబంధిత ప్రధానోపాధ్యాయులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు దీనిపై స్పందించి పాఠశాల ప్రాంగణంలో అక్రమంగా చెట్లు నరికేసిన కలప దొంగలు ఎవరన్నది తేల్చాలని స్థానికులు చెబుతున్నారు.

# సూరికాపురంలో వైభవంగా మాతమ్మతిరుణాళ్లు

విజయపురం, మే 10 ప్రభాతవార్త:



మండలంలోని సూరికాపురం ఆది ఆంధ్రవాడలో మాతమ్మ తిరుణాళ్లు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని గ్రామంలోని వీధులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మాతమ్మను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఆదివారం సాయంత్రం ఆలయ ఆవరణలో పలువురు భక్తులు కంకణాలు ధరించి అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక భక్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన అమ్మవారి భక్తులు మాతమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# తొండమాన్‌పురంలో శివలింగాలకు మహర్దశ

## శిథిలావస్థ నుంచి పూజలకు





తొండమాన్‌పురంలో నూతనంగా పూజలందుకుంటున్న త్రికాల జ్ఞానేశ్వరుడు

ఆలయ ఆవరణలో బావి తవ్వటానికి సిద్ధం చేస్తున్న వరలు

శ్రీకాళహస్తి, మే 10 ప్రభాతవార్త

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు శైవక్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. ముఖ్యంగా పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తూ ఆకర్షణీయంగా మారింది. అంతేకాక పలు దివ్యక్షేత్రాలు వెలసి ఉన్నాయి. ఈ నేపథ్యంలో తొండమాన్‌పురంలో ఓ వైపు శివాలయాలు, మరో వైపు వెంకటేశ్వరస్వామి ఆలయం వెలసి ఉంది. తొండమాన్‌పురంలో గత కొంత కాలంగా శివాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మట్టిలో కలసి పోతున్నాయి. ఎంతో కాలంగా మట్టిలో కలసిపోయిన శివలింగాలను గురించి పట్టించుకోలేదు. పురావస్తుశాఖ పరిశీలన మేరకు ఇక్కడ ఐదు మహత్తరమైన శివలింగాలు ఉండాలనిచెబుతున్నారు. అయితే ప్రస్తుతం కొత్తగా పూజలందుకుంటూ ఆలయ నిర్మాణానికి సిద్ధమైన ప్రాంతంలో మరో శివలింగం ఎక్కడ ఉ ందో అంతుచిక్కకుంది. పూర్వం ఇక్కడ ఐదుశివ లింగాలు ఉన్నట్లు పురావస్తుశాఖ ఆధారాలు. శిథిలమైన లింగాల్లో మూడు పూజలందుకుంటున్నాయి. ప్రస్తుతం మరో శివలింగం సిద్ధమౌతుంది. ప్రస్తుతం పూజలందుకుంటున్న శివాలయాల్లో బొక్కసం పాళెంలో కోదరండరామస్వామి ఆలయం ప్రస్తుతం ఈ ఆలయం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉంది. ఇది మరకత లింగంగా చెబుతున్నారు. మరో శివలింగం తొండమ నాడులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా వెలసిన మోక్షేశ్వరస్వామి ఆలయం,

### రెండేళ్ళ క్రితం భోగేశ్వరాలయం:

శిథిలావస్థకు చేరుకున్న భోగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి శివలింగాలకు మంచిరోజులు తీసుకువస్తున్నారు. గ్రామంలో మూడు శివాలయాలు ఉండగా రెండింటిలో పూజలు జరుగుతుండగా భోగేశ్వరాలయంలో వెలసిన శివలింగాన్ని రెండేళ్ళ క్రితం ఇక్కడ పని చేసిన ఆర్‌డిఓ రామారావు పట్టుబట్టి పూజలకు సిద్ధం చేసారు.

### శిథిలావస్త నుంచి పూజల దాక . . .

భోగేశ్వరాలయం పురాతనమైన ఆలయం. ఈ ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. కానీ గ్రామస్థులు పట్టించుకోలేదు. ఈ సమస్యను గుర్తించిన గ్రామానికి చెందిన యువకులు ఆధ్యాత్మిక చింతనతో ముందుకు వచ్చారు. భూమిలో పూడిపోతున్న శివలింగాలను బయటకు తీసారు. వాటిని ప్రతిష్ఠించుటకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. శైవ మతానికి సంబంధించిన వేదపండితులతో చర్చించారు. వారు ఖరారు చేసిన ముహూర్తం ప్రకారం పూజా కార్యక్రమాలు చేపట్టారు. శివలింగాన్ని శుద్ధం చేసారు. శాస్త్రోక్తంగా పూజలు ప్రారంభించారు.

### త్రిలోకేశ్వరునికి కొత్త ఆలయం:

తొండమాన్‌పురంలో శివలింగాలకు మహర్ధశ వస్తుంది. మూడు లింగాలు ప్రస్తుతం పూజలందుకుంటుండగా ప్రస్తుతం నాలగవ లింగానికి పూజలతో పాటు ఆలయ నిర్మాణానికి సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ భాను అనే యువ పూజారి సారథ్యంలో కొత్త ఆలయ నిర్మాణానికి సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ నిర్లక్ష్యానికి గురైన లింగం 'మరకత లింగం' గా చెబుతున్నారు. ఇక్కడ తమిళనాడుకు చెందిన 'ఆరన్‌పణి ట్రస్టు' ఆలయాన్ని నిర్మించుటకు ముందుకు వచ్చినట్లు చెబుతున్నారు. ఈ లి ంగాన్ని రికార్డుల్లో ఉన్న సమాచారం మేరకు త్రికాల జ్ఞానేశ్వరుడు అంటారు. ఈ లింగానికి ఆలయం నిర్మాణానికి చురుగ్గా ప్రయత్నాలు సాగుతున్నాయి. పూజారి భాను ఇక్కడే ఉంటూ పూజలు నిర్వహిస్తూ పనులు చేపట్టడానికి సిద్ధం చేస్తున్నారు. అయితే మరో లింగం భూముల్లో ఎక్కడుందో అంతుపట్టకుంది. ఇక్కడ ఆలయ ఆవరణలో బావి తవ్వతానికి కూడా సిద్ధం చేస్తున్నారు. తొండమాన్‌పురం ఓ ఆధ్యాత్మిక చింతన కేంద్రంగా మారనున్నట్లు సమాచారం. ఈ ఆలయాన్ని ప్రారంభించటానికి ఇటీవల గుడిమల్లం కుంబాభిషేకం సందర్భంగా హాజరైన పుష్పగిరి మఠం పీఠాధిపతి ని ప్రారంభోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను

# సద్వినియోగం చేసుకోండి

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



తిరుపతి, మే 10 ప్రభాతవార్త

ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆదివారం తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 08772227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలియజేశారు.

# గ్రీవెన్స్‌డేని సద్వినియోగం చేసుకోవాలి - తహసీల్దార్

కేవీబీ పురం, మే 10 ప్రభాతవార్త:

కేవీబీ పురం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తనూజ తెలిపారు. మండల స్థాయి అధికారుల సమక్షంలో ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. రెవెన్యూ, భూ వివాదాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు తదితర అంశాలకు సంబంధించిన వినతులను సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

# శ్రీ చెంగాళమ్మ బోర్డు వేస్తే చైర్మన్ నేనే : చంద్రశేఖర్‌రెడ్డి



సూళ్లూరుపేట, మే 10 ప్రభాతవార్త : సూళ్లూరుపేట ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాళ మాత తల్లి తనకు, తన కుటుంబానికి అన్ని విధాలఅండ అని వంశపారంపర్య ధర్మకర్త అంటూ ప్రచారంలో ఉన్న అర్వభూమి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్వభూమి వంశం తరపున తనకు వంశపారంపర్య ధర్మకర్తనంటూ 2009వ సంవత్సరంలో అప్పటి ఉమ్మడి హైకోర్టు తనకు ఉత్తర్వులు జారీ చేసి ఉందని ఆయన తెలిపారు. తాను అప్పటి నుంచి వంశపారంపర్య ధర్మకర్తగా తనను ఆమోదించాలని స్థానికంగా ఉన్న శ్రీచెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానంలోని దేవాదాయ శాఖ అధికారులను కోరినప్పటికీ వారు ఒత్తిళ్లకు తలొగ్గి అప్పట్లో కొంత మందికి అనుకూలంగా పని చేశారని అన్నారు. తాను కొన్ని రోజులు చైర్మన్ సీట్‌లో కూర్చున్నప్పటికీ కొన్ని కారణాలతో తాను తిరిగి వెళ్ళిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటినుంచి తన పోరాటం కొనసాగుతూనే ఉందని కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేసే ప్రతిసారి తాను వెలుగులోకి తీసుకొస్తు న్నప్పటికీ తనకు న్యాయం జరగడం లేదని వాపోయారు. 2019వ సంవత్సరం నుండి 2024 వరకు తాను కొన్ని సమస్యలతో ఈ విషయమై పట్టించుకోకపోవడంతో అప్పట్లో చైర్మన్‌గా దువ్వూరు బాలచంద్రారెడ్డి పని చేశారని ఆయన చెప్పారు. ప్రస్తుతం తాను చైర్మన్‌గా ఉంటానని కోర్టు ఉత్తర్వులు చూపినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో తిరిగి తాను హైకోర్టును ఆశ్రయించానని చెప్పారు. హైకోర్టు గత నెల 27వ తేదీన దేవాదాయ శాఖట్రస్ట్ బోర్డు నియామకంపై జారీ చేసిన నోటిఫికేషన్ నిలుపుదల చేయాలంటూ మే ఆరో తేదీన మధ్యంతర ఉత్తరవులు జారీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం చైర్మన్‌గా రేసులో ఉన్న తిరుమూరు సుధాకర్‌రెడ్డి అంటే తనకు వ్యక్తిగతంగా ఎటువంటి కక్షలు లేవని ఎవరో అభూత కల్పనలతో తమ మధ్య వివాదాలను సృష్టిస్తున్నారని తెలిపారు. తామిద్దరము కారిజాత గ్రామానికి చెందిన వారమని మా మధ్య ఎటువంటి గొడవలు లేవని అర్వభూమి చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. తాను ట్రస్ట్ బోర్డు విషయంలో రాజీ పడుతున్నానని ప్రచారం జరుగుతుందని ఇందులో వాస్తవం లేదని చెప్పారు. తాను చైర్మన్‌గా అమ్మకి సేవ చేయాలని భావిస్తున్నానని బోర్డు సభ్యులను వారికి ఇష్టమైన వారిని నియమించుకోవచ్చునని ఆయన తెలిపారు. తాను ప్రలోభాలకు లోంగే ప్రసక్తే లేదని చెప్పారు. వేసవి సెలవల అనంతరం హైకోర్టులో తన పిటీషన్‌ను పరిశీలిస్తారని కోర్టు ఇచ్చే తీర్పుతో తాను ఏకీభవించి, దానికి అనుగుణంగా నడుచుకుంటానని చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికే తన వద్దకు ఎంతో మంది రాజీలకు వచ్చిసర్దుకుపోవాలని సూచిస్తున్నారని తెలిపారు. గతంలో తనపై కేసులను నమోదు చేయడంతో పాటు దౌర్జన్యం చేయడాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. తిరువూరు సుధాకర్‌రెడ్డి కాకుండా మరొకరు చైర్మన్‌గా రంగంలోకి వస్తే మీరు తప్పుకుంటారా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ అటువంటి ఆలోచన తనకి లేదని తెలిపారు. వంశపారంపర్య ధర్మకర్తగా ఒకవేళ చైర్మన్‌గా అవకాశం వస్తే తాను ఆ పదవికి న్యాయం చేస్తానన్నారు. అలాగే తన తదనంతరం తన కుటుంబ సభ్యులు వారికి ఇష్టమైతే వంశపారంపర్య హక్కులపై పోరాటం చేయవచ్చునని తెలిపారు. ప్రస్తుతం అదే విధంగా మీపై గతంలో లాగా ప్రవర్తించరా అన్న ప్రశ్నకు ఆయన బాదులిస్తూ ఇటువంటి వాటికి భయపడే ప్రసక్తే లేదని అన్ని శ్రీ చెంగాళమ్మ తల్లి అండగా ఉండి అన్నీ చూసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## శివయ్య సన్నిధిలో ఎన్నికల చీఫ్



శ్రీకాళహస్తి,మే 10 ప్రభాతవార్త: స్వయంభువుగా వెలసిన వాయులింగేశ్వరుని సన్నిధిలో ఆదివారం భారత ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్‌కుమార్,రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్‌లు ఆదివారం మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారు ఆలయానికి రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఆలయాధికారి బికె వెంకటేశులు సారధ్యంలో ఆలయ మర్యాదలతో వేదపండితుల వేద మంత్రాలతో స్వాగతం పలికారు. వారికి ఆలయ ఇఒ చైర్మెన్ ప్రత్యేకంగా సహస్రలింగేశ్వరాలయం వద్ద ఏర్పాట్లు చేసారు. వేదపండితులతో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు. తరువాత మృతుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ ఆలయ అభివృద్ధికి సంబంధించి వివరించారు. స్వాగతం చెప్పిన వారిలో జాయింట్ కలెక్టర్ గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, శ్రీకాళహస్తి తహశీల్దార్ టి వి సుబ్రమణ్యం, ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్ఓ రవి తదితరులు ఉన్నారు.

## చల్లపాళెం బిసి కాలనీ రక్షణకు ఇరిగేషన్ పనులు



శ్రీకాళహస్తి రూరల్,మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు చెరువు నుంచి గ్రామాలకు వెళ్ళు పంట కాలువలు అధ్వాన్నంగా మారాయి. చెరువుకు దగ్గరలో ఉన్న చల్లపాళెం బిసి కాలనీ పంట కాలువ నీటితో బురదమయంగా మారింది. దాంతో ఈ బిసి కాలనీని రక్షించుటకు ఇరిగేషన్ శాఖ రక్షణ గోడను నిర్మాణం చేపట్టారు.ఓవైపు కాలనీలోకి నీరు జోరబడు తుండగా బురదమయంగా మారింది. ఇక ఈ గ్రామానికి సంబందించిన ఆయకట్టుకు నీరు పారక కాలువ బురదతో నిండి ఉండటంతో రూ.9.5లక్షలతో రక్షణ గోడను నిర్మిస్తున్నారు. కాగా చుక్కల నిడిగల్లు దళిత రైతుల ఆయకట్టుకు రూ.6.75 లక్షలతో టెండర్ పిలిచారు. ఈ గ్రామంలో దళిత రైతులకు సంబంధించి 150 ఎకరాల ఆయకట్టు ఉంది.

**తొండమనాడు చెరువుకు షట్టర్లు:**

శ్రీకాళహస్తి మండలంలోని అతి పెద్ద చెరువు తొండమనాడు చెరువు ఈ చెరువు నుంచి సుమారు ఏడు చెరువులకు అనుబంధంగా నీరు సరఫర అవుతుంది. అయితే ఈ చెరువుకు సంబంధించిన తూములకు షట్టర్లు లేదు. కొత్తగా 9.6లక్షలతో నాలుగు తూములకు నాలుగు షట్టర్లు ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం అనుమతించింది. పంట కాలువలను జాతీయ ఉపాధి పథకంలో పంట కాలువలు బాగు చేయుటకు తొండమనాడు, పుల్లారెడ్డి కండ్రిగలో నూరు రోజుల పనులకు ప్రతిపాదించారు.

## 45లక్షల కు బిల్లులు మాయం!

**-నాయకులు మధ్య వివాదం**

రైల్వే కోడూరు, మే 10 ప్రభాతవార్త: ప్రజాధనం పంచాయతీ నిధులు దుర్వినియోగం పెద్ద నాయకులు మధ్య రగడకు దారి తీసింది. ప్రతి పక్షం మో ప్రజానాయకులో విమర్శలు గుప్పిస్తే సహజం. స్వపక్షంలో సర్పంచిని చేతిలో పెట్టుకొని అయిదేళ్ళ పాటు కీలుబొమ్మలా ఆడించిన నాయకులే నేడు పంచాయతీలో జరిగిన లక్షల అవినీతి కుంబకోణంపై రగడకు దారులు వెతికి దళిత సర్పంచిని ఇబ్బందులకు గురి చేయడం చూస్తుంటే, ఇంత కాలం సర్పంచిని అడ్డుపెట్టుకొని అభివృద్ధి పనుల పేరుతో కోట్ల పనులు చేసి సంపాధించుకున్న స్వపక్ష నాయకులు మధ్య విబేధాలే నేడు దళిత సర్పంచి మెడకు ఉచ్చు బిగించే సన్నాహాలకు దారి తీసే వైనం మేజర్ పంచాయతీ మంగంపేటలో చోటు చేసుకుంది. ఈ పంచాయతీ లో భారీగా కోట్లలో అవినీతి జరిగిందన్న విమర్శలు ఆరోపణలు తో డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి సుమారు 25రోజుల కింద ట విచారణ పేరుతో రికార్డులు స్వాదీనం చేసుకొని విచారణ కొనసాగిస్తున్నారు. దీంతో సర్పంచి, అప్పట్లో పనిచేసిన కార్యదర్శులు ఏమి జరుగుతుందోనని గుండెలు పిడికిలి పట్టుకొని చస్తుంటే ఇంతకాలం సర్పంచిని వెన్నుదట్టి మేము న్నాం అని అభయామిచ్చిన స్వపక్ష నాయకులు వారి మధ్య వున్న విబేధాలతో దళిత సర్పంచెని మెడకు ఉచ్చు తగిలించి బావిలో వేసి చేదడం చూస్తుంటే విచారణ అధికారి వారికి మేలు చేసి గడ్డన వేయాలని చూచిన స్వపక్ష నాయకుల విబేధాలతో వివాధాలకు దారితీసిన సంఘటన సర్పంచి, కార్యదర్శులు మెడలకు చుట్టుకొనే పరిస్థితి దాపరించునున్నట్లు తెలుస్తుంది. దీనిని బట్టి చూస్తే దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు పదవి ముగిచేవరకు సర్పంచి ది ఏముంది అంతా మాదేనని విర్రవీగిన నాయకులు ఇప్పుడు ఈ పరిస్థితి కి వచ్చారంటే పంచాయతీ ప్రజలే ముక్కునవేలేసుకొనే పరిస్థితి. ఇది ఇలా ఉంటే మమ్ములను బయట పెట్టి ఇబ్బంది పెట్టే పరిస్థితులు వస్తే పంచాయతీ నిధులు మమ్ములను బెదిరించి ధోసుకున్న వారిని కూడా బయట పెడతామనే పరిస్థితి లో సర్పంచి కార్యదర్శులు కూడా రంగం సిద్ధం చేసుకున్నట్లు కూడా లేకపోలేదు.

## ఎస్వీ గోశాలకు 1,600 టన్నుల ఎండుగడ్డి విరాళం



తిరుమల,మే 10 ప్రభాతవార్తప్రతినిధి: గోసంరక్షణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, కోరారు. టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ నెహ్రూ ఫౌండేషన్ శ్రీనివాస సేవా ట్రస్ట్ ఛైర్మన్ టి.సత్యనారాయణ ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ గోశాలకు ఆదివారం 180 లారీల ద్వారా సుమారు 1600 టన్నుల ఎండుగడ్డిని విరాళంగా అందజేశారు. ఇంత భారీ స్థాయిలో మొదటిసారిగా విరాళం అందించడం అభినందనీయమన్నారు. గోవుల పరిరక్షణ, పాడి ఉత్పత్తుల పెంపు కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం సమాజానికి ఆదర్శమన్నారు. ఈ గోశాలల్లో మొత్తం 2974 గోవులు, ఎద్దులు, లేగదూడలు ఉన్నాయని వెల్లడించారు.

### సోషల్ మీడియాలో ...

## విద్వేష పోస్టులు పెడితే కఠిన చర్యలు

**- ఎస్పీ తుషార్ డూడి హెచ్చరిక**



చిత్తూరు, మే 10 ప్రభాతవార్త: సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం, వదంతులను వ్యాప్తి చేయడం వంటివి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. కడప జిల్లాలో ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించింది. వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఇతర సోషల్ మీడియా వేదికల్లో మతపూరిత విద్వేషపూరిత సందేశాలు, ఫోటోలు, వీడియోలు, రెచ్చగొట్టే కంటెండ్‌ను షేర్ చేయకూడదని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాజంలో శాంతి, మత సామరస్యంను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, మతపరమైన ద్వేషంను ప్రోత్సహించడం, అశాంతిని రేకెత్తించే కంటెంట్‌ను పోస్టు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఒక్క పోస్టు సమాజంలో అశాంతిని సృష్టించగలదని, పోస్టు చేసే ముందు దాని ప్రభావం గురించి ఆలోచించాలని ఎస్పీ కోరారు. గ్రూప్ అడ్మిన్‌లు తమ గ్రూపుల్లో షేర్ చేసే ప్రతి మెసేజ్‌ను నిశితంగా పరిశీలించాలని, ఎదైనా విద్వేషపూరిత, అభ్యంతకరమైన, రెచ్చగొట్టే కంటెంట్ వున్నట్లు గుర్తిస్తే వెంటనే ఆ సందేశాలను తొలగించి సంబంధిత వ్యక్తులను గ్రూప్ నుండి తొలగించాలన్నారు. ఏ సోషల్ మీడియా వేదిక అయినా వదంతులను వ్యాప్తి చేయవద్దని, ఎదైనా సమాచారంను నమ్మే ముందు లేదా ఫార్వర్డ్ చేసే ముందు సంబంధిత అధికారుల ద్వారా లేదా విశ్వసనీయ వార్తా సంస్థల ద్వారా వాస్తవాలను ధృవీకరించుకోవాలన్నారు. వదంతులను వ్యాప్తి చేయడం వల్ల ప్రభుత్వ, ప్రజా ఆస్తులకు నష్టం వాటిల్లుతుందని, అలాగే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని, ఇది సమాజంలో ఘర్షణలకు దారి తీయవచ్చునన్నారు.

### తాతయ్య గుంట గంగమ్మకు...

## గణనాథుని పట్టు వస్త్రాల సమర్పణ



తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ కు కాణిపాకం దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు అందజేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, దేవస్థానం చైర్మన్ మనీ నాయుడు తదితరులు

కాణిపాకం, మే 10 ప్రభాతవార్త : తిరుపతి తాతయ్య గంగమ్మ అమ్మవారికి కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం తరపున ఆదివారం మొట్టమొదటిసారిగా పట్టు వస్త్రాలను సమర్పించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రముఖ ఆలయంలో జరిగే ఉత్సవాల సందర్భంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈ మేరకు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ మేరకు పూతల పట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ దంపతులు, కాణిపాకం దేవస్థానం చైర్మన్ వి మణి నాయుడు, పాలకమండలి సభ్యులు, పూతలపట్టు నియోజకవర్గం లోని టిడిపి నాయకులతో కలిసి తిరుపతి చేరుకొని అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. వారికి గంగమ్మ దేవస్థానం చైర్మన్ మహేష్ యాదవ్, ఈవో జయ కుమార్ లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం నూతన పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయంలో సమర్పించారు. సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి గంగమ్మ దేవస్థానం చైర్మన్ అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను, కాణిపాకం దేవస్థానం పాలకమండలి సభ్యులు అనసూయ, శ్రీ వాణి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానాచార్యులు పణి స్వామి, సూపరిండెంట్ కోదండపాణి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, అర్చకులు వేద పండితులు పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్లపై పెరుగుతున్న పనిభారం

**- రీసర్వే, సాధారణ సర్వే విధులతో తీవ్ర ఒత్తిడి**

**- ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సర్వేయర్ల విజ్ఞప్తి**

యర్రావారిపాలెం, మే 10 ప్రభాతవార్త: గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న విలేజ్ సర్వేయర్లు తీవ్ర పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే కార్యక్రమంతో పాటు సాధారణ సర్వే విధులను కూడా నిర్వహించాల్సి రావడంతో సర్వేయర్లు మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న సచివాలయాల్లో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ, రెవెన్యూ శాఖకు చెందిన సర్వేయర్లపై మాత్రం అదనపు బాధ్యతలు పడుతున్నాయని పేర్కొంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రీసర్వే కార్యక్రమంలో పాల్గొనాల్సి వస్తుండగా, అదే సమయంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలనే ఒత్తిడి కూడా ఉంటోందని చెబుతున్నారు.

ఇక సాధారణ సర్వేలకు సంబంధించిన వెరిఫికేషన్ ప్రక్రియలను రాత్రి వేళల్లో కూడా నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొన్నట్లు సర్వేయర్లు వాపోతున్నారు. ఈ పరిస్థితి ఒక్క మండలానికి పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నట్లు సమాచారం. పని ఒత్తిడి కారణంగా కొంతమంది సర్వేయర్లు ఉద్యోగాల పట్ల ఆసక్తి కోల్పోతుండగా, మరికొందరు ఉద్యోగాలు వదిలివేసే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని తెలుస్తోంది. ఎన్నో కష్టాలు పడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినప్పటికీ, అధిక పనిభారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రీసర్వే కార్యక్రమానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాధారణ సర్వే విధులకు వేరుగా సిబ్బందిని కేటాయించాలని సర్వేయర్లు ఉన్నతాధికారులను కోరుతున్నారు. అలా చేస్తే విధుల్లో సమర్థత పెరగడంతో పాటు పనిఒత్తిడి కూడా తగ్గే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారుల స్పందించి గ్రామ సర్వేయర్ల కష్టాలను పట్టించుకుంటారో లేదు వేచి చూడాలి.

# సూళ్ళూరుపేట డివిజన్

## జనసేన కార్యకర్తకు ఆర్థికసాయం



సూళ్ళూరుపేట, మే 10 ప్రభాతవార్త: జనసేన కార్యకర్త కష్టాలలో ఉన్నారన్న సమాచారం. తడ మండలం, అక్కంపేట గ్రామానికి చెందిన పాల ప్రసన్న కుమార్‌కు ఆదివారం 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్‌కు గురై కాలు విరిగి, పనికి వెళ్లలేక ఇంటికే పరిమితమయ్యారు. దీంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సూళ్ళూరుపేట నియోజకవర్గ జనసేన నాయకులు మానవత్వంతో స్పందించి, ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు మాభాష, నక్క హరిబాబు, కయ్యాలకోటి, ఆవుల దాస్, పద్మజ, సుజాత, తడ మండల నాయకులు జనార్ధన్, సుధా, వినోద్, దొరవారిసత్రం మండల ప్రధాన కార్యదర్శి ఎంబేటి ప్రవీణ్, శరత్, ఇతర జన సైనికులు పాల్గొన్నారు.

## దోమలు బాబోయ్ దోమలు



వాకాడు, మే 10 ప్రభాతవార్త: ఎండ తీవ్రతగా ఉన్న అకాల కొద్దిపాటి వర్షం వచ్చిన దోమలు బెడద ఎక్కువగా ఉండడంతో ప్రజలు అల్లాడుతున్నారు. పాత, కొత్త హరిజనవాడలో మురికి కాలువలో చెత్త చెదారం పేర్కొనపోయి విపరీతమైన దుర్వాసనతో అల్లాడుతున్న ప్రజలు. మురికి కాలులో అధ్వానంగా ఉన్నాయన్నారు. ఇప్పటికీ ఆ చెత్త చెదారంలో దోమలు ఎక్కువై విషపూరితంగా మారే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆవేదన బాధ వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గత నాలుగు రోజుల నుండి అప్పుడప్పుడు కొంచెం చినుకులు పడిన వెంటనే దోమలు ఎక్కువ అవడంతో ఇప్పటికే అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నట్లు ప్రజల్లో భయంమాందోళన కలుగుతుందన్నారు. ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, ఎన్ని పర్యాయములు ప్రజలు పంచాయతీలకు సంబంధించిన అధికారులకు, తెలియజేసిన మురికి కాలువలో చెత్త చెదారం పేర్కొనపోయి ఉన్న తర్వాత ఉన్న ఇప్పటివరకు పరిశుభ్రత లేకపోవడం బాధాకరమని ప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి స్వయంగా పరిశీలించగలరని మా బాధను అర్థం చేసుకొని మురికి కాలువలను పరిశుభ్రంగా చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరుతున్నారు. పలు వీధులలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉన్నాయని, పలుమార్లు మరమ్మతులు చేయాలని తెలియజేసిన పట్టించుకున్న దాఖలు లేవు అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ స్పందించాలన్నారు. దోమలు బెడద ఒక అయితే, పందులు మరోపక్క, వీటికి జోడు సంభవిస్తున్న సీజనల్ వ్యాధులు వ్యాపించే విధంగా డ్రైనేజీలు ఉన్నాయని, వెంటనే ప్రజలును కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. ఎండా కాలంలో ఇప్పటి వరకు వర్షాలు పడుతున్న డ్రైనేజీలలో క్లీన్ చేసి బ్లీచింగ్ చల్లకపోగా, కనీసం వ్యాధి నిర్మూలన కోసం ట్యాంకుల ద్వారా పిసికారి కూడా చేయకపోవడం పంచాయితీ నిర్లక్ష్యం అర్థమవుతుందని, ఇప్పటికైనా సంబంధించిన మండల పాలకులు, జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని వాకాడు ప్రజలు కోరుతున్నారు.

## అగ్ని బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం : ఎమ్మెల్యే



వెంకటగిరి, మే 10 ప్రభాతవార్త: మండలం దగ్గవోలు గ్రామంలో శుక్రవారం జరిగిన గ్యాస్ లీక్ అయి జరిగిన అగ్ని ప్రమాద బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకుంటామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. ప్రమాదంలో గాయపడి తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు గ్రామస్తులు ద్వారా ఆర్థిక సహాయాన్ని సహాయం అందచేశారు.చికిత్స పొందుతున్న బాధితులను గ్రామస్తులు ద్వారా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడమే కాకుండా, తక్షణ సహాయం కింద బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం నుండి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులు వీరపు వెంకటేశ్వర్లు, మంజులమ్మలకు 40 వేల రూపాయలు గ్రామ టీడీపీ నాయకులు సంక్రాంతి శంకరయ్య, మాజీ సర్పంచ్ ఉదయ్ కుమార్, ఎద్దల హరనాథ్ కాచిన జగదులు ద్వారా అందచేశారు. అలాగే బొడుగు జయమ్మకు రు.5000 రూపాయలు, పాడి.ప్రసాద్‌కు రూ.5000లు బోనుబోయిన సుబ్రమణ్యంకు రూ.5000లు సహాయం అందచేస్తామని తెలియజేశారు.

## నేడు తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల దినం



నాయుడుపేట, మే 10 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాయుడుపేట మండల పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ మేరకు నాయుడుపేట తహశీల్దార్ ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయంలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. మండల స్థాయి అధికారులు అందరూ ఈ వేదికపై అందుబాటులో ఉంటారని, ప్రజలు తమ విన్నపాలను అధికారులకు నేరుగా సమర్పించుకోవచ్చని ఆయన తెలిపారు. భూ సమస్యలు, రేషన్ కార్డులు, పెన్షన్లు మరియు ఇతర పౌర సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. బాధితులు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆధార్ కార్డు మరియు అవసరమైన పత్రాలతో హాజరై అర్జీలను సమర్పించాలని సూచించారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు.

## మేర్లపాక తొల్‌గేట్ వద్ద ప్రమాదం: ఇద్దరు మృతి



ఏర్పేడు,మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి తిరుపతి జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రెండు మోటార్ సైకిళ్ల ఢీకొన్న సంఘటనలో ఇకరు అక్కడికక్కడే మృతి చెందగా మరోకరు చికిత్స పొం దుతూ మృతి చెందినట్లు సమాచారం. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి తిరుపతి జాతీయ రహదారి మేర్లపాక వద్ద ఏర్పేడు నుంచి తన ద్వీచక్ర వాహనంలో కరుణాకర్ నాయుడు (60) తిరుపతిలో కాపురం ఉంటూ ఏర్పేడు సమీపంలోని తన సొంత పొలాన్ని చదును చేయించుటకు వస్తుండగా శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామానికి చెందిన శశిధర్‌రెడ్డి తన మోటార్‌సైకిల్‌పై వస్తూ ఢీకొంది దాంతో కరుణాకర్ నాయుడు అక్కడికక్కడే మృతి చెందగా, శశిధర్‌రెడ్డిని తిరుపతి తరలించారు. చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందినట్లు ఆదివారం సమాచారం అందింది. అయితే ఈ దారిన వస్తున్న ఓ కంటైనర్ డ్రైవర్ ప్రమాదం తన ఎదుటే జరగటంతో భయపడిన కంటైనర్ డ్రైవర్ వాహనాన్ని తిప్పారు. దాంతో తన వాహనంపై ఉన్న బండరాయి జారి రోడ్డుపై పడింది. అయితే బండరాయితో ఎలాంటి ప్రమాదం జరగలేదని, ఏర్పేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ సంఘటన రెండు కుటుంబాల్లో తీవ్ర ఆవేదనను మిగిల్చింది.

## 20న సిఎం చంద్రబాబు దంపతులు కుప్పం రాక..?



కుప్పం, మే 10 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సిఎం సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 20వతేది కుప్పం రానున్నట్లు సమాచారం. ఆ రోజు కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమాంబ అమ్మవారి విశ్వరూప దర్శనంకు సిఎం దంపతులు హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం అమ్మవారి దర్శించుకుని మరలా తిరుగుప్రయాణం అవుతారని తెలిసింది. ఈ పర్యటనపై పూర్తిస్థాయిలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా గతేడాది సైతం సిఎం చంద్రబాబునాయుడు ద ంపతులు అమ్మవారి విశ్వరూప దర్శనం రోజు హాజరై దర్శించుకున్న విషయం విదితమే.



తిరుపతి నగరంలోని శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో నిర్వహించే జాతరలో భాగంగా ఆదివారం మాతంగి వేషంలో భక్తులు. -ప్రభాతవార్త, తిరుపతి

# తిరుపతి డివిజన్

## శ్రీవారి సేవలో సిఇసి గ్యానేష్ కుమార్



తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేష్ కుమార్ తెలిపారు. తిరుమలశ్రీవారిని ఆదివారం ఉదయం సిఇసి గ్యానేష్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, తిరుమల డిఎస్పీ విజయశేఖర్ స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బాల్యం బలై...పోతోంది!

### -గాంధీ తాత వేషధారణలో బాలుడు భిక్షాటన



ఓబులవారిపల్లి, మే 10 ప్రభాతవార్త : నేటి భారతంలో ఎండ కన్ను ఎరగని రాకుమారులు ఉన్నారు. అదే ఎండకు మాడి మసై పోయే కాళ్లకు చెప్పులు లేకుండా భిక్షాటన చేస్తున్న నిరుపేదలో ఉన్నారు. అయితే ప్రస్తుత సమాజంలో బాల్యం బలైపోతుందని చెప్పవచ్చు. కొంతమంది బాల కార్మికులు గాను మరికొంతమంది బాలబాలికలు 10 సంవత్సరాలలోపు ఉన్న వారి భిక్షాటన చేస్తూ మరో ప్రక్క స్వాతంత్ర సమరయోధులు అయినటువంటి గాంధీతాత వేషధారణలో రంగులు పూసుకుని పొట్ట గడవక భిక్షాటన చేస్తూ సమాజంలో తిరుపతి, రైల్వే కోడూరు మరికొన్ని పట్టణాలలో ఇలా దర్శనమిస్తూ ఉంటారు. ఈ సంఘటన చూసిన ప్రతి ఒక్కరు బాల్యం బలైపోతుందని వారి జీవితం అగమ్య గోచరంగా మారుతూ మసకబారుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొంతమంది పిల్లలు గంజాయి కలవాటుపడుతూ భిక్షాటన చేస్తున్న తల్లిదండ్రులు అడుగుజాడల్లోని జీవనం గడుపుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా బాల కార్మికులు నిర్మూలన బడి వీడి పిల్లలను బడిలో చేర్పించే అధికారులు, అలాగే గంజాయి మరియు బ్రౌన్ షుగర్ మత్తు పానీయాలకు అలవాటు పడుతున్న మైనర్ బాలలను కౌన్సిలింగ్ ఇప్పించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వారి తల్లిదండ్రులను కూడా మందలించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పేదల విద్య కోసం వివిధ సాంఘిక సంక్షేమ హాస్టల్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు బిగ్ చాట్ చేసేవారు తమ పిల్లల్ని హాస్టల్లో చేర్పించి బాగా చదివించాలి వారికి అవగాహన కల్పించాలని, పలువురు విద్యావేత్తలు మానవతావాదులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.





కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని దేశ ప్రధాన ఎన్నికల సంఘం అధికారి గ్యానేష్ కుమార్ దర్శించుకున్నారు. ఆలయ ఇ.ఓ ఏర్పాట్లు పర్యవేక్షించారు.
-ప్రభాతవార్త, కాణిపాకం





తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ కు కాణిపాకం దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు అందజేస్తున్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, దేవస్థానం చైర్మన్ మనీ నాయుడు తదితరులు
-ప్రభాతవార్త, కాణిపాకం

## ఆన్ కాల్ డ్రైవర్లతో...తప్పని తిప్పలు!



తొట్టంబేడు మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్‌లో ఆన్ కాల్ డ్రైవర్లతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెగ్యులర్ డ్రైవర్లు రిటైర్డ్ అవుతున్న కొత్త నియామకాలు జరగడం లేదు. దీంతో ఆన్ కాల్ డ్రైవర్లపై ఆధారపడవలసిన పరిస్థితి నెలకొని ఉంది. శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో 106 సర్వీసు బస్సులు రోజు నడుస్తున్నాయి. పండుగ సమయంలో రద్దీ మరీ ఎక్కువగాను, ఆ సమయాల్లో బస్సులను అదనంగా ట్రిప్పులను తిప్పాల్సి ఉంది. ఇక్కడ సమస్య ఏమిటంటే రెగ్యులర్ ఉద్యోగి కంటే కాంట్రాక్ట్ ఉద్యోగికి వేతనం తక్కువ చెల్లించి తీసుకోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించాలి. శ్రీకాళహస్తి నుంచి ఇటు తిరుపతి అటు నెల్లూరు లకు నిత్యం ఉద్యోగుల కాకుండా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు.శ్రీకాళహస్తి దక్షిణ కైలాసంగా పేరుంది. ఇక్కడికి నిత్యం భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు. ఆన్ కాల్ డ్రైవర్ల వలన డిపోలో బస్సులు గ్యారేజ్ లకే పరిమితం అవుతున్నాయి. దీంతో ఆర్టీసీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అంతేకాకుండా నిత్యం ప్రయాణికులు ప్రయాణించే మార్గంలో ప్రైవేటు బస్సులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటయిన తర్వాత నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఆర్టీసీకి గతంలో ఎన్నడు లేని విధంగా భారీ లాభాలను ఆర్జిస్తోంది. మరొక సమస్య ఏమిటంటే మండలాలకు బస్సులను ఏర్పాటు చేస్తే ఆర్టీసీ ఆదాయం మరింత గణనీయంగా పెరుగుతోంది. గతంలో తొట్టంబేడు మండలంలో పల్లెవెలుగు బస్సులు వచ్చేవి అయితే నేడు ఆ పరిస్థితి కానరావడం లేదు. ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పెట్టిన తర్వాత మహిళలు అధికంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. తొట్టంబేడు మండలం బోనుపల్లి, కాసరం, రామానుజులపల్లి ప్రాంతాల్లో మాత్రం పాఠశాల విద్యార్థుల కోసం మాత్రమే రోజుకు రెండు ట్రిప్పులు బస్సులు తిరుగుతున్నా యని మిగతా సమయంలో బస్సుల ఊసే లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పెట్టనంతవరకు మండలంలో ఉండే మహిళలు వృద్ధులు పిల్లలు ఆటోరిక్షాలను ప్రయాణ నిమిత్తం సంప్రదించేవారు మని అయితే నేడు ప్రభుత్వం ఉచిత బస్సులు ఏర్పాటు చేసిన తర్వాత మండల ప్రజలకు ఆర్టీసీ సేవలు కరువయ్యా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని తొట్టంబేడు మండల ప్రజలు కోరుతున్నారు.

## శివయ్య సేవలో...టిటిడి బోర్డు సభ్యుడు



శ్రీకాళహస్తి,మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయు లింగేశ్వరుని దర్శనానికి ఆదివారం టిటిడి బోర్డు సభ్యులు ఆనందసాయి కుటుంబ సభ్యులతో వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఎపిఆర్ఓలు రవి, రాజశేఖర్‌లు వేదపండితుల వేదమంత్రాలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల చిత్ర పటాలను తీర్థ ప్రసాదాలను ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ అందించారు.

## రాహుకేతుదోష నివారణ పూజల్లో ఎంఎల్‌సి



శ్రీకాళహస్తి,మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను ఆదివారం బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రస్తుత ఎంఎల్‌సి సోము వీర్రాజు కుటుంబసభ్యులతో కలసి జరిపించుకున్నారు. ఆదివారం కుటుంబ సభ్యులతో రాగా వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్దఆలయ చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్, ఎపిఆర్ఓ రవి,స్థానిక బిజెపి నాయకుడు జివి అమర్‌రాథ్‌లు స్వాగతం పలికారు. తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనం అందించి వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## తేరువీధిలో భకుల్తకు నీడ కల్పించండి



శ్రీకాళహస్తి,మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేయు భక్తులకు తేరువీధిలో నిలువ నీడ లేక తిప్పలు పడుతున్నారు.గతంలో పని చేసిన ఇఓలు బిక్షాల గాలిగోపురం వద్ద అయినా చలువ పందిళ్ళు వేసి భక్తులకు చల్లటి నీటిని అందించే వారు. ప్రస్తుత ఇఓ వెంకటేశులు, చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్‌లు కార్యాలయం పాలనే కాకుండా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారు. ఆలయంచుట్టూ భక్తులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నారు. అయితే ఇటు చెన్నై, అటు నెల్లూరు,విజయవాడ, బెంగుళూరు నుంచి వచ్చే భక్తులు దేవస్థానం సమాచారం కేంద్రం వద్ద దిగి తేరువీధి గుండా ఆలయానికి చేరుకుంటారు. బస్సులు దిగినప్పటి నుంచి వ్యాపారస్తులు చెప్పులు ఉచితంగా భద్రపరచబడుతుందని వారి నెత్తిన పత్రి అంటగట్టి వందలు వసూలు చేసుకుంటున్నారు. పూజల పేరుతో మభ్యపెట్టి గుంజుకుంటున్నారు. చెప్పుల్ని వదలి వెళ్ళి తిరుగుపయనంలో భక్తులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారింది. కాళ్ళు కాలి, బొబ్బలు వస్తున్నాయి. ఎండలు దడపుట్టిస్తుంటే అధికారులు ఎసిల్లో కూర్చొని భక్తుల తిప్పల్ని పట్టించుకోవటం లేదు. భక్తులకు ఎలాంటి సదుపాయం కల్గని అంశాలకు రూ.కోట్లు వెచ్చించే దేవాదాయశాఖ తేరువీధిలో భక్తులకు కనీస నీడ, నీళ్ళ సదుపాయానికి సంబంధించి పట్టించుకోక పోవటం దారుణమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే ధ్యేయం



శ్రీకాళహస్తి, మే 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ 173వ నెల సేవా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించింది. ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులను అందజేసారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత మునిర్ భాష మాట్లాడుతూ.. ఏ కులంలోనైనా ఏ మతంలోనైనా దేవునికి దండం పెట్టేముందు పేదవానికి అంత అన్నం పెట్టు అన్న పరమార్థాన్ని ఆదర్శంగా తీసుకొని, పేదవానికి అంత సహాయం చేయాలని కోరారు. తీర్థయాత్రలు చేయడం కన్నా తమ ఇంటి ముందు ఉన్న పేదవానికి కుంచెత్తు సహాయం అందజేస్తే అదే తీర్థయాత్ర చేసినంత పుణ్యమని కాబట్టి ప్రతి ఒక్కరు పేదలకు సహాయం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. తన సేవకు వెన్నంటూ ఉండే కొనుగోలుదారులు, హెల్పింగ్ హాండ్ సంస్థ సభ్యులు, తన దుకాణంలో పనిచేసే సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గరికిపాటి రమేష్, బాబా ఫరీద్, హరిబాబు, గాంధీ, ప్రత్యేక ప్రతిభావంతులు, హెల్పింగ్ హాండ్ సంస్థ సిబ్బంది, చిల్డ్రన్ ఫ్యాన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివయ్య సేవలో తెలంగాణ మంత్రి



శ్రీకాళహస్తి,మే 10 ప్రభాతవార్త: వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం తెలంగాణ మంత్రి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తెలంగాణకు చెందిన ఎస్‌సి,ఎస్‌టి మైనారిటి వెల్ఫేర్‌శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణరావు కుటుంబ సమే తంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ బికె వెంకటేశులు ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు, ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

## పవిత్రారెడ్డి సంతాపం



శ్రీకాళహస్తిరూరల్,మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామానికి చెందిన శశిధర్‌రెడ్డి శనివారం రాత్రి జరగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించిన విషయం విదితమే. ఆదివారం ఉదయం మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ పవిత్రా రెడ్డి గ్రామానికి వెళ్ళి ఓదార్చారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. మృతదేహానికి నివాళులర్పించారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఎన్డీయే పాలన



తొట్టంబేడు, మే 10 ప్రభాతవార్త: గ్రామ స్వరాజ్యమే దేశాభివృద్ధికి మూలం అని, అందులో భాగమే భాగంగానే గ్రామ పంచాయతీ వ్యవస్థను పటిష్టం చేసి గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తు న్నదని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం కొనియాడారు. శ్రీకాళహస్తి మండలానికి చెందిన బొక్కసంపాలెం గ్రామానికి అవార్డు లభించడంలో పాత్రధారులైన గ్రామ ప్రజలకు, పంచాయతీ రాజ్ అధికారులకు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో అవార్డులు సాధించిన శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి, గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



తొట్టంబేడు,మే 10 ప్రభాతవార్త: సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తొట్టంబేడు నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్ )లో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు అర్జీలు సమర్పించుకోవచ్చునని ఎంపీడీవో పి.సురేంద్రనాథ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్య వేదికలో రెవెన్యూ,పెన్షన్ రేషన్ కార్డు,ఇల్లు, బిల్లులు, సర్టిఫికెట్స్ పోలీస్ కు సంబంధించిన వ్యవహారాలను అర్జీల రూపంలో స్వీకరిస్తామన్నారు. సాధారణ సమస్యలు ఉంటే ఏడు రోజులు విచారణ అవసరమైతే 30 రోజులు, కోర్టు పాలసీ తదితర వాటిపై తొంభై రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఇక్కడికి నేరుగా రాలేని వారు ఆన్లైన్ ద్వారా కూడా చేసుకోవచ్చని ఆయన అన్నారు. సంబంధిత అర్జీలకు రిసిప్ట్ కూడా ఇస్తారన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొట్టంబేడు మండల ప్రజలకు తెలియజేసాశారు.

## అమ్మ చూపేది...అనురాగం



తొట్టంబేడు మే 10 ప్రభాతవార్త: మండలంలోని దిగువ కొణత నేరి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి చలపతి నాయుడు,గాలి మురళి నాయుడు మాతృ మూర్తుల ఆశీర్వాదం తీసున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ యుగంలో మారని అమ్మ ప్రేమ మనం ఎంత వేగంగా దూసుకుపోతున్నా,అమ్మ చూపే అనురాగం మాత్రం మార లేదు. ఒకప్పుడు ఉత్తరాల ద్వారా ప్రేమను పంచుకున్న తల్లులు, ఇప్పుడు వీడియో కాల్స్‌లో బిడ్డల ముఖం చూసి మురిసిపోతున్నారు. మనల్ని నడక నేర్పిన చేతులకు, వృద్ధాప్యంలో ఆసరాగా నిలవడమే మనం చేసే అతిపెద్ద పూజ. ఈ మాతృ దినోత్సవం సందర్భంగా మనల్ని పెంచి పెద్ద చేసిన మాతృమూర్తి కళ్ళలో కన్నీరు రాకుండా చూసుకుందాం అని గాలి బ్రదర్స్ అన్నారు. అమ్మ లేని ఇల్లు దీపం లేని గది వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ చౌదరి, తెలుగు యువత నాయకుడు నాని పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.వి.రమణ సన్మాన



శ్రీకాళహస్తి, మే 10 ప్రభాతవార్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగం ఆధ్వర్యంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులుగా శెంజిగరం వెంకటరమణయ్య, ఎస్.వి. రమణ నియమితులైన సందర్భంగా ఆదివారం కొత్తపేట కార్గిల్ సెంటర్ సమీపంలోని వినాయక ఆలయం వద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పగడాల ప్రతాప్ అధ్యక్షతన గరికపాటి చంద్రశేఖర్ సారధ్యంలో కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు, మిత్రులు, అభిమానులు శ్రేయోభిలాషులు ఎస్.వి. రమణను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గరికపాటి చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవ పట్ల నిబద్ధత, బీసీల హక్కుల సాధన పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఎస్.వి. రమణ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని సంఘానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మాతృమూర్తి సేవే శ్రీరామరక్ష : బృందమ్మ



శ్రీకాళహస్తి, మే 10 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని మహిళలకు, తల్లులకు బొజ్జల బృందమ్మ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తన మనసులోని భావాలను మీడియాతో పంచుకున్నారు. ఒక తల్లికి బిడ్డగా పెరిగాను.. పెళ్లయ్యాక ఒక ఇంటికి కోడలిగా వెళ్లాను. అత్తతో కలిసి కుటుంబ బాధ్యతలు నేర్చుకున్నాను. తరువాత పిల్లలు పుట్టాక ఒక తల్లిగా, నా భర్తకు భార్యగా కుటుంబాన్ని ఎంతో బాధ్యతగా ముందుకు నడిపించాను. రాజకీయాల్లో మగవారు ఎక్కువగా బయట కనిపిస్తారు, కానీ వారి వెనుక మహిళల కష్టం, సహనం, బాధ్యత ఎంతో ఉంటుంది అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు కుటుంబంతో పాటు పిల్లల భవిష్యత్తుపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఒక మహిళ కూతురిగా, కోడలిగా, భార్యగా, తల్లిగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తుంది. కుటుంబాన్ని కాపాడే శక్తి తల్లిదగ్గరే ఉంటుంది.అందుకే ప్రతి మహిళ గొప్పది అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రసాద్‌కు నివాళులు



ఓబులవారిపల్లి, మే 10 ప్రభాతవార్త : ఓబులవారిపల్లి మండలం ఐలరాజు పల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ అను వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో భౌతిక కాయా నీకి ఆదివారం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్షి ్మలు నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటాం అధైర్య పడవద్దు అంటూ వారి కుటుంబానికి ఒక్క రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఒక లక్ష రూపాయలను ఇచ్చి ఆర్థిక సహాయం అందించారు.అన్ని విధాల అండగా ఉంటామని ఓదార్చారు రోడ్డు ప్రమాదాల్లో జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యువతకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.